జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 02 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 25 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్ చీనీ భాయీభాయీ

### జిన్‌పింగ్ ఆశాభావం

బీజింగ్,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్, చీనీ భాయీభాయీ అన్న నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. భారత్– చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన పరస్పర స్నేహం కోసం చేయిచాచరు. ఈ మేరకు భారత రాష్ట్రపతి

మిగతా12లో..

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

### రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ

మిగతా 2లో..

### నేడు పార్లమెంట్ ముందుకు

# వక్ఫ్ బిల్లు

## సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్

### బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

### పార్లమెంట్‌కు హాజరుకు ఎన్డీయే ఎంపీలకు ఆదేశం



న్యూఢిల్లీ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేందప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన

మిగతా 12లో..



# విపక్షాల తప్పుడు ప్రచారం

**బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం**

- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు
- హెచ్‌సీయూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి
- మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్
- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం

మిగతా 2లో..

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- కాంగ్రెస్ అరాచకానికి ఇది పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం
- పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు
- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలనకు ఇదే నిదర్శనం
- కాంగ్రెస్ పాలనపై అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన

మిగతా 2లో..

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

- దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు
- కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు



న్యూఢిల్లీ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 12లో..

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

- హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసుల మోహరింపు
- పలు పార్టీల పిలుపు నేపథ్యంలో అధికారుల చర్యలు

హైదరాబాద్, మార్చి31(ప్రజాజ్యోతి): కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన

మిగతా 2లో..

## ప్రధాని మోడీతో చిలీ అధ్యక్షుడు భేటీ

న్యూఢిల్లీ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు– సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.



## విదేశీ యువతిపై అత్యాచారం

**దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం**

హైదరాబాద్, ఏపిల్ర్1(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగి పోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి

మిగతా 12లో..

## వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

**భారీ నష్టాలతో ముగిసిన సూచీలు**

**1400 పాయింట్లకు పైగా క్షీణించిన నిఫ్టీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి.

మిగతా 12లో..



## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్
- రజతోత్సవ సభపై వరంగల్ నేతలో చర్చ

గజ్వేల్,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు– చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

- భారీగా చెలరేగిన మంటలు.. అలముకున్న పొగ
- 17మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు



అహ్మదాబాద్,ఏప్రిల్1(ప్రజాజ్యోతి): గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు–చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాకర్టీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ.. ' రోజు ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స

మిగతా 12లో..

# సంపాదకీయం

## సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్దం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ది గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పులు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిషంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.


# ఆత్మహత్యల ఆలోచనలు వద్దు!

### నిశ్శబ్దంగా మృత్యువుతో పోరాడుతున్న యువత

### మద్యం, మాదక ద్రవ్యాలు, ఆర్థిక భారాలు, బెట్టింగ్, కుటుంబ విభేదాల వల్ల పెరుగుతున్న ఆత్మహత్యలు

రాయపోల్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి

ప్రతి ఉదయం మనం వార్తాపత్రికలు తెరిచినప్పుడల్లా ఎక్కడో ఓ యువకుడు, యువతి ఆత్మహత్య చేసుకున్న వార్త కంటపడుతుంది. కొన్ని క్షణాలపాటు ఆ వార్త మనల్ని కదిలించినా, కొద్ది సేపటికి మర్చిపోతాం. యువత కలల ప్రపంచాన్ని ఊహించుకుంటూ ఎదుగుతున్నారు. కానీ వారి లోపల నడుస్తున్న మానసిక పోరాటాన్ని ఎవ్వరూ గమనించటం లేదు. కుటుంబ సభ్యులతో నవ్వుతూ మాట్లాడినా, స్నేహితులతో సరదాగా గడిపినా, లోపల మాత్రం తీవ్ర ఒత్తిడిని అనుభవిస్తూ ఒక్కసారిగా తుది నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిత్యం ఒత్తిడితో ఉండే యువత మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోకపోతే, వారి భవిష్యత్తును కాపాడలేం. మనం రోజూ వార్తల్లో చదివే ఆత్మహత్య ఘటనలు కేవలం ఒక న్యూస్ కాదుబీ అవి ఒక తల్లిదండ్రిని మరియు పిల్లల కోరికలు, అచీవ్‌మెంట్స్ అన్నింటిన ఒక్కసారిగా నాశనమయ్యేలా చేసే విషాద సంఘటనలు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.అర్.బి) అధ్యయనాల ప్రకారం భారత్‌లో ప్రతి గంటకు 35 మంది యువతీయువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారు, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదికల ప్రకారం, 18–29 సంవత్సరాల వయస్సు గల యువతలో మరణానికి ప్రధాన కారణాల్లో ఆత్మహత్య రెండవ స్థానంలో ఉంది. అయితే, యువతను ఈ దారిలోకి నెడుతున్న అంశాలను మనం విశ్లేషించాలి. భారతదేశ యువతను మానసికంగా కుంగదీస్తున్న ప్రధాన సమస్య ఆర్థిక ఒత్తిడి. చదువుకోవడానికి తీసుకున్న విద్యా రుణాలు, నిరుద్యోగ భయం, కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాల్సిన బాధ్యత %–% ఇవన్నీ యువతను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన కోర్సుల ట్యూషన్ ఫీజులు సామాన్య కుటుంబాలకు మించిన భారం అవుతున్నాయి. ఉదాహరణకు, ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఎం.బి.బి.ఎస్ కోర్సు ఫీజు రూ. 50 లక్షల నుంచి 1.25 కోట్లు వరకు ఉంటోంది. మధ్య తరగతి కుటుంబాలకి ఇంత భారీ భారం మోస్తూ చదవడం ఓ ఛాలెంజ్‌గా మారుతుంది. ఎన్.సి.అర్.బి గణాంకాల ప్రకారం, గత ఏడాది ఆత్మహత్యలు చేసుకున్న యువతలో 30శాతం మంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో 45 మిలియన్ మంది విద్యార్థులు విద్యా రుణాల బారిన పడగా,



భారత్‌లోనూ అదే పరిస్థితి. యువతపై కుటుంబ సభ్యులు అంచనాలను పెంచడం, వారిపై అధిక ఒత్తిడిని పెంచడం కూడా వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును కేవలం మార్కుల, జీతాల పరంగా మాత్రమే అంచనా వేస్తే, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోలేకపోతే, పిల్లలు ఒంటరితనంలో మునిగిపోవటంతో పాటు, విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఏ) నివేదిక ప్రకారం, 2023 నాటికి భారతదేశంలో విద్యార్థులపై రూ. 1.5 లక్షల కోట్లు విద్యా రుణ భారం ఉంది. విద్యార్థులు చదువు పూర్తి చేసిన తరువాత తగినంత ఆదాయ వనరులు లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటం, రుణాన్ని తిరిగి చెల్లించలేని స్థితిలో ఉండటం %–% ఇవన్నీ ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. మహారాష్ట్రలో ఇటీవలే ఓ విద్యార్థి తన మెడికల్ విద్య పూర్తి చేసినా ఉద్యోగం రాక, రుణ ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆర్థిక ఒత్తిడి, నిరుద్యోగ భయాలతో యువత డబ్బు సంపాదించడానికి తక్షణ మార్గాలను వెతుకుతూ, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల వలలో పడుతున్నారు. రమ్మీ, క్రికెట్ బెట్టింగ్, పోకర్ వంటి యాప్‌లు యువతను లాభాల ఆశతో మోసగిస్తున్నాయి. ఓడిపోయినప్పుడు అప్పులు పెరిగి, వారిని తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. గతేడాది మహారాష్ట్రలో ఓ యువకుడు రూ.12 లక్షలు బెట్టింగ్‌లో కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న ఘటన అందరికీ గుణపాఠం కావాలి. చైనా ప్రభుత్వం గేమింగ్ వ్యసనాన్ని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనలు అమలు చేస్తోంది. యువత రాత్రిపూట గేమ్స్ ఆడకుండా, మితంగా గడపాలని నిబంధనలు పెట్టింది. కానీ భారత్‌లో ఇప్పటికీ సమర్థమైన నియంత్రణ లేదు. బెట్టింగ్ యాప్‌లు యువతను క్షణిక సంపద ఆశతో మోసం చేస్తున్నా, తల్లిదండ్రులు, సమాజం వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడం లేదు.

ఇక భారతదేశంలో మద్యం మరియు మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోంది. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) నిర్వహించిన అధ్యయనం ప్రకారం, యువతల 15–30 సంవత్సరాల వయస్సు గల యువతలో 60శాతం మందికి పైగా మద్యం లేదా ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు. సరదాగా మొదలైన ఈ అలవాటు కొంతకాలానికి తీవ్రమైన వ్యసనంగా మారి వారి జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ సమస్య కేవలం భారతదేశంలోనే కాదు. అమెరికాలో ప్రతి ఏటా దాదాపు వేలాది మంది మద్యం, మాదక ద్రవ్యాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. దక్షిణ కొరియాలో అధిక మద్యం వినియోగంతో పాటు ఆత్మహత్యల రేటు కూడా పెరుగుతోంది. భారత్ లో ప్రతి ఏడాదీ దాదాపు 13 వేల మంది మద్యం ప్రభావం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారు. తాత్కాలికంగా సమస్యల నుంచి తప్పించుకోవడానికి మద్యం, డ్రగ్స్ వైపు వెళ్తున్న వారు, చివరకు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోతున్నారు. భారతదేశంలో మద్యం దుకాణాల సంఖ్య పెరుగుతుండటం, డ్రగ్ మాఫియా పట్టు బిగుస్తుండటం, వాటికి నిరోధక చర్యలు తక్కువగా ఉండటంతో యువత మద్యం, డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. మహారాష్ట్రలో పూణే, ముంబై లాంటి ప్రధాన నగరాల్లో కొకైన్, హెరాయిన్ వంటి ప్రమాదకర డ్రగ్స్ అధికంగా వినియోగంలో ఉన్నాయని నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదికలు చెబుతున్నాయి. యువత ఈ వ్యసనాల నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనక, మానసిక స్థిరత్వాన్ని కోల్పోయి ఆత్మహత్యల వైపు వెళ్తున్నారు. యువతలో వ్యసనాన్ని నయం చేసేందుకు అవసరమైన "డీ–అడిక్షన్ సెంటర్లు" దేశంలో తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం "నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్" కింద కొద్దిపాటి కేంద్రాలను నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రభుత్వ డీ–అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కేంద్రాల్లో చికిత్స ఖరీదైనదిగా మారిపోతుండటంతో, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా చికిత్స అందించే విధంగా బడ్జెట్ కేటాయించాలి. కుటుంబ సమస్యలు కూడా యువత మానసిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు, విడాకులు, పిల్లలపై నిర్లక్ష్యం %–% ఇవన్నీ పిల్లల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఓ ఇంట్లో ప్రేమతో పెరిగిన పిల్లలు భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కోగలరు. కానీ తల్లిదండ్రుల విభేదాల మధ్య పెరిగిన పిల్లలు అస్థిరతను అనుభవిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభిప్రాయాలను పట్టించుకోకపోతే, వారి మనోవేదనను అర్థం చేసుకోకపోతే, యువత ఒంటరితనంతో పోరాడుతూ చివరకు ఆత్మహత్య అనే తప్పుడు నిర్ణయానికి వెళున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం "ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ వెల్ఫేర్ సెంటర్స్" కింద కొన్ని కేంద్రాలు నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లా కేంద్రంలో "ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్" ఏర్పాటు చేయాలి. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా "పాజిటివ్ పేరెంటింగ్" అనే అవగాహన తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ సమస్యను అరికట్టేందుకు సమాజం, కుటుంబాలు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. స్కూళ్లు, కాలేజీల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు వారి అభిరుచులను బట్టి మార్గదర్శనం చేయాలి. మద్యం, మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరం. బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నియంత్రణకు చైనా, దక్షిణ కొరియా లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలి. ఒక యువకుడు లేదా యువతి ప్రాణాన్ని కోల్పోయినప్పుడు, బాధ కుటుంబానికే కాదుబీ అది సమాజం, దేశం కూలిపోయే ఓ కీలకమైన ఆస్తి. "నీ సమస్య నాకు ముఖ్యం" అని యువతకు చెప్పగలిగితేనే, వారి ప్రాణాలను కాపాడగలం. పరణనికి ప్రణగా ప్రేమించ బిడ్డలను కోల్పోయిన కుటుంబాల్లో వెలసే నిశ్శబ్ద కేకలు మళ్ళీ వినిపించకుండా, అందరం యువత శ్రేయస్సు కోసం మంచి మార్గదర్శకాలతో ముందుకు రావాల్సిన సమయం ఇది.



వ్యాసకర్త
భాగన్నగారి రవీందర్ రెడ్డి
ఎం.ఏ జర్నలిజం

# విపక్షాల తప్పుడు ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు–ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు–న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హెూం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహెూం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది. అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు.

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌సీయూకు వెళ్తామని ప్రజాప్రతినిధులు ప్రకటించిన సందర్భంగా హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసులు మోహరించారు. మంగళవారం వర్సిటీకి వెళ్లాలని బీజేపీ ఎమ్మెల్యేలు, నేతల బృందం నిర్ణయించింది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే హెచ్‌సీయూ మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు సీపీఎం పిలుపునిచ్చింది. 400 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. మరోవైపు హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్ద కూడా బలగాలను మోహరించారు. అలాగే హెచ్‌సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

హెచ్‌సీయూ భూముల అమ్మకానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ వద్ద ఆందోళనకు పిలుపునివ్వగా.. సీపీఐ పార్టీ మాత్రం దీనికి దూరంగా ఉంది. సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘాలు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అలాగే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని బీఆర్ఎస్ పార్టీ కూడా ఖండించింది. కాంగ్రెస్ సర్కార్ ఆచీతూచి వ్యవహరించాలని, ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా రాబోయే తరాలకు ఏం మిగలదని.. దీనిపై సీఎం రేవంత్ పునరాలోచన చేయాలని, వెనక్కి తగ్గాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో హైదర్‌గూడ క్వార్టర్స్ నుంచి హెచ్‌సీయూ వద్దకు వెళ్లి నిరసన చేయాలని నిర్ణయించింది.

ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక బృందంలా ఏర్పడి హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి హెచ్‌సీయూ భూముల వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. అయితే ఎమ్మెల్యేలు వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు పెద్దఎత్తున హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు మోహరించారు. ఇప్పటికే ఆ భూములు ప్రభుత్వానివే అంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. దీనికి సంబంధించి రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కార్.. 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను సీఎంవో విడుదల చేసింది. అయితే కంచగచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిథ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భారత్ చీనీ భాయిభాయి

మొదటిపేజీ తరువాయి..

ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు– డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు–చేసుకోవడం విశేషం. పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్– చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు– మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన మండలఅధికారి హీరాలాల్

• సన్న బియ్యం పంపిణీ ప్రారంభం





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్,01 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని నిత్యవసరాల దుకాణంనెంబర్1910002,దుకాణం నెంబర్ 1910003(డి ఆర్ డిపో)లలో మంగళవారం ఉదయం రెవిన్యూఅధికారులు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అరులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతినెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్న బియ్యం అందజేయనున్నారని అన్నారు, తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతీ ఒక్క కుటుంబం లో ఒక వ్యక్తికీ 6 కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీటీ హీరాలాల్, ఆర్ ఐ నూర్ సింగ్,సిబ్బంది రమేష్,మాజీ జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఎల్.తిరుమల, నాయకులు జల్కె పాండు రంగ్, విట్టల్,సూర్య వంశీ పాండు, బత్తిని కిషన్,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి

• బజార్ హత్నూర్ పంచాయతీ సెక్రటరీ





గ్రామ పంచాయతీ సెక్రెటరీ సునీల్ రెడ్డి

**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 :** బజార్ హత్నూర్, భూగర్భ జలాల స్థాయి భారీగా తగ్గిన నేపథ్యంలో ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడు కోవాలని, వర్షాలు కురిసేంత వరకు ఉన్న నీటిని సద్విని యోగం చేసుకోవాలని, గ్రామ పంచాయితీ సెక్రటరీ సునీల్ రెడ్డి సూచించా రు. గ్రామ పరిధిలోని వార్డు లకు మంచి నీరు సరఫరా అ య్యే వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. వాగులలో నిరు మరియు బోర్ బావులలో నీటి శాతం తగ్గిపోతుంది, మరియు బజారత్నూర్ ప్రాజెక్టులో నీరు ఎండిపోవడంతో రానున్న రోజుల్లో నీటి సరఫరా ఏవిధంగా ఉంటుందో, కావున మంచి నీరును వృధా చేయకుండా వాడుకోవాలి, ఎన్నడూ లేనివిధంగా కరవు ఉందని, భూగర్భ జలాల స్థాయి పూర్తిగా పడిపోవడం ఆందోళనకరమని అన్నారు. అయి నప్పటికీ ప్రతి ఒక్కరు ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకున్నట్లయితే మంచినీటి ఇక్కట్లు తగ్గుతాయి కావున ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు, ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటా మని తెలిపారు. నీటి ఇక్కట్లు పెరగక ముందే అందుబాటులో ఉన్న మంచి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

- కుచ్చిర్యాల గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ఒక్కొక్కటిగా గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ





**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని కుచిర్యాల గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గల జగదాంబ దేవి సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామంలో అన్ని సీసీ రోడ్లు నిర్మిస్తామని త్వరలోనే బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఒక్కొక్కటిగా గ్రామ సమస్యలు అన్ని తీర్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో గ్రామంలో సిసి రోడ్డు మంజూరు కు గ్రామస్తులు ఎమ్మెల్యేని కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి స్వామి, రైతు సంగం మండల అధ్యక్షలు బొడ్డు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురేందర్, అల్లాకొండ ప్రశాంత్, రూపుచంద్, మాజీ ఉప సర్పంచ్ రవి, సుదీర్, అబిలాష్, రమణ గౌడ్, ప్రవీణ్, బాపురెడ్డి, సోమేశ్, రమణ, చిన్నయ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యూవ వికాసం పథకం దరఖాస్తు ఫారాన్ని మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఈబిసి/ ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీ వర్గాల అభివృద్ధి కొరకు రాజీవ్ యూవ వికాస పథకంలో లబ్ధి పొందుటకు ఇదివరకే ఆన్లైన్, మీ సేవలో దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత డాక్యుమెంట్లను దరఖాస్తు ఫారంతో సహా క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని మున్సిపల్ కమిషనర్ జి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసిన ఫారాలను మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రం నందు కార్యాలయ పనివేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 5 ఏప్రిల్ 2025 లోపు సమర్పించాలని తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోనట్లయితే ఏప్రిల్ 15 లోపు దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తు ఫారాన్ని డాక్యుమెంట్లతో సహా ప్రజా పాలన సేవ కేంద్రం నందు సమర్పించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాలకు జతపరచవలసిన డాక్యుమెంట్లు ఆధార్ కార్డు, రేషన్ కార్డు (లేదా) ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత జారీ చేయబడింది) శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాలకు), సదరమ్ సర్టిఫికేట్ (పిడబ్ల్యుడిల కోసం), పాస్‌పోర్ట్-సైజ్ ఫోటోగ్రాఫ్, ఉలనెరేబుల్ గ్రూప్ సర్టిఫికెట్ దుర్బల సమూహ ధృవీకరణ పత్రం (మండల స్థాయి కమిటీ ద్వారా ధృవీకరించబడింది) పైన తెలిపిన డాక్యుమెంట్లతో దరఖాస్తు ఫారమును ఆన్ లైన్, మీసేవ నందు నమోదు చేసుకొని అట్టి దరఖాస్తు ఫారము(డాక్యుమెంట్లతో సహా)ను క్యాతనపల్లి మున్సిపాలిటీ నందు అందజేయాలని తెలిపారు.

## బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలి

• బెట్టింగ్, గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

• కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్



**ఆసిఫాబాద్ : ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి :** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, %।ఆఉ% బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించు కొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే %।ఆఉ% క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. %।ఆఉ% బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.

## తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ పథకం దేశానికే ఆదర్శం

రాజీవ్ గాంధీ పంచయత్ రాజ్ సంగటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి





**దండేపల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు కొక్కి రాల సురేఖ ఆదేశానుసారం దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ షాపులలో సన్న బియ్యం పథకం అమలు కార్య క్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగారాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అమలు పథకాన్ని దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని కొనియాడారు. మంచిర్యాల నియోజకవర్గంలో శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు పాలన దక్షితతో రాష్ట్రంలోనే మంచిర్యాల నియోజకవర్గం మొదటి స్థానం లో నిలుస్తుంది అని అన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల కళ్ళలో ఆనందం నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ఇన్చార్జులుగా లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చాంద్ తాజా మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు తాజా మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, తోట మోహన్, మాజీ ఎంపీపీ జాబు కాంతా రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాండ్ల విజయ్ కట్కూరి రాజన్న చుంచు శ్రీధర్, బేరా బాపు, తోట రాజయ్య, బిల్లకూరి బాపు అల్లం సత్తయ్య,తాండ్ర లింగయ్య,రేషన్ డీలర్ సతీష్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 315 వ వర్ధంతిని జయప్రదం చేయండి.

## జై బాపు జై భీం జై సంవిధన్ కార్యక్రమం విజవంతం చేయాలి



**వాంకిడి, ఏప్రిల్ 01 ప్రజాజోతి :** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై నేటి జై బాపు జై భీం జై సంవిధా న్ కార్యక్రమంలో భాగంగా బుధవారం2-4-2025 నుండి మండలంలోనీ 28 గ్రామపంచాయతీలో గల ప్రతి గ్రామం లో వెళ్లి జై బాపు జై భీం జై సంవిధానన్ కార్యక్రమం విజయవంతం చెయ్యగలరు ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు,మరియు మాజీ వార్డ్ సభ్యులు,మాజీ ఎంపీపీ లు,మాజీ ఎంపీటీసీ లు ,సర్పంచ్ లు ,మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే వార్డ్ సభ్యులు సర్పంచ్‌లు ఎంపీటీసీలు జడ్పీటీసీ లు ఎంపీపీ లు ఈ కార్యక్రమం పాల్గొన్నాలి అన్నారు.

## ఉద్యోగ పదవి విరమణ పొందిన వెంకటరమణ ఉపాధ్యాయయునికి సన్మానం చేసిన హెచ్‌ఎం అరుణ



**జైనూర్ ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** జైనూర్ మండలం పట్నపూర్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విదులు నిర్వహించి నేడు ఉద్యోగపదవి విరమణ పొందుతున్న పీస్ హెచ్‌ఎం వెంకటరమణ గారికి ఉట్నూర్ స్టార్ పంక్షన్ హోల్ యందు నిర్వహించిన సన్మాన సభలో పట్నపూర్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు 38 ఏడు ఏళ్ళు తమ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులకు మంచి విద్య బోధన అందించారు వారి భోదనతో నేడు ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయి కి ఎదిగారు వారీకి మంచి స్థానాన్ని అందించి పదవి విరమణ పొందుతున్న రూపావత్ వెంకటరమణ ఉపాధ్యాయుని సాలువతో సత్కరించారు వారితో పాటు ప్రధాన ఉపాధ్యాయులు అరుణ రాజేంద్ర ప్రసాద్ వంకీల గజానంద్ కళ బాయి ఇంద్రజ దాత్తత్రి తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలో గల షాపు నం. 5 లో నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళల వేలి ముద్ర తీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ



**జన్నారం, ప్రజా జ్యోతి ఏప్రిల్ 1 :** జన్నారం మండల కేంద్రంలో యువ నాయకులు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గత 5 వారలుగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది. వేసవి కాలంలో ప్రతి మంగళవారం వార సంతకు వచ్చే ప్రజల దాహర్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నాట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్,సామాజిక కార్యకర్త కొత్త శ్రీనివాస్ గుప్తా, యువజన సంఘం నాయకులు కుమార్, గంగన్న యాదవ్, ప్రశాంత్, విజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

సిపిఐ ఎంఎల్‌రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి




**వాంకిడి, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూముని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్దమైంది. ఇట్టి భూములను కాపాడాలని హెచ్ సి యూ విద్యార్థులు అట్టి భూముల దగ్గరికి వెళ్లగా వారిని అరెస్ట్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబరి దారులకు అనుకూలంగా వ్యవహరి స్తుంది. విద్యార్థుల అక్రమ అరెస్టులని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఆ 400 ఎకరాల భూములను అక్రమంగా ప్రభుత్వం తీసుకుంటే భవిష్యత్తు లో సిపిఐ ఎం ఎల్ రెడ్ స్టార్ పార్టీ తరపున ఉద్యమాలు తప్పవని హెచ్చరిస్తున్నాము.

## శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప..



**బెజ్జూర్ ఎప్రిల్ 1 (ప్రజాజ్యోతి):** మండల కేం ద్రంలో మంగళవారం నాడు ఆదివాసి భవనంలో చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ప్రజలు బాజా భజంత్రీలతో ఘనస్వాతం పలికారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు కోసం ప్రత్యేకంగా కంప్యూటర్ శిక్షణఇవ్వాలని వారి భవిష్యత్తు ఎంతో మేరుగు పడుతుంది. ఉన్నత ఉద్యోగాలకు తోడ్పడుతుంది. చేతన్ ఫౌండేషన్ సహాయంతో ఎన్నో కార్యక్రమాలు చేశామని అన్నారు. అనంతరం చేతన్ ఫౌండేషన్ సభ్యులు సురేష్. కృష్ణ మాట్లాడుతూ కోనప్ప గారు వల్ల నియోజకవర్గంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశామని. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరుమల ప్రాంతాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## కేసరి ఆంజనేయులు గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్



**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి :** దళిత బహుజన విప్లవ వీరుడు మొగలు పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల అశ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన బడుగు బలహీన వర్గాల ప్రజ లను కలుపుకొని గౌడ కులస్తులు విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమానికి జిల్లాలోని గౌడ సోదరులు హాజరుకావాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్. జిల్లా అధ్యక్షులు కోంద్ర మనోహర్ గౌడ్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పట్టణాలలో వాడ వాడల పాపన్న విగ్రహాలు ఉన్నచోట విగ్రహాలకు పూల మాలలు వేసి పాపన్న చిత్రపటాలకు పూలు వేసి ఘనంగా 315 వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసి పాపన్న పోరాట చరిత్రను ప్రజలందరికీ వివరించి బీసీ లకు రాజ్యాధికారం వచ్చేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## వాంకిడి నివాసి రెండు ప్రభుత్వ ఉద్యోగాల కుసుమం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన బెల్లాల రమేష్, తార దంపతుల తనయుడు బెల్లాల శివ ప్రసాద్. రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి మండలానికి పేరుని తీసుకు వచ్చారని, ఆయనను. తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు, మండల ప్రజలు పలువురు. అభినందిస్తున్నారు. గత సంవత్సరం ఎపిజిబిలో. జాబ్ చేస్తూ ఈరోజు వెలువడిన ఐబీపీఎస్. ఫలితాల్లో ఇండియన్ బ్యాంక్ క్లర్క్ గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఈ విజయం అన్నారు. ఒక ప్రభుత్వ జాబ్ ఉన్నప్పటికీ మరొక్క ప్రభుత్వ జాబ్ వచ్చి మరింత బాధ్యత పెరిగిందని. సంతోషాన్ని. వ్యక్తం చేశాడు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకుని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతను తీసుకురాలని. చదువును ఇష్టంగా కఠోర శ్రమతో చదువుకుంటే ఉన్నతస్థాయి, ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చాన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికొస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమలు

– అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

– %ఐఓ|% జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్



**రఘునాథ పల్లి, ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజురుల ప్రభుత్వం నడుస్తుందని ఎస్ ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్ అన్నారు మంగళవారం రోజున ఉదయం ఎస్ఎఫ్ఐ నాయకుల ఇళ్ల వద్దకు వచ్చిఅక్రమంగా అరెస్ట్ చేసి రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజు రులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుందన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆలోచింపజేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గొడుగు రమేష్ నాయకులు మనిత్ రాజ్ తదితరులు ఉన్నారు

## తెలంగాణ పండుగలాగా సన్న బియ్యం పంపిణీ

● కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.




**చెన్నారావుపేట ఏప్రిల్1( ప్రజా జ్యోతి) :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో పలు గ్రామాల్లో రేషన్ షాప్ ల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమం అమీనాబాద్ అక్కల్ చెడ ఉప్పరపెల్లి పాపయ్య పేట బొజేరువు గ్రామాల్లో చేపట్టగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆయన పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ పేదవాడి కడుపు నింపడమే ప్రజా ప్రభుత్వ ద్యేయమన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యాన్ని ఇవ్వడం చరిత్రలోనే మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన అన్నారు....

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అమీరుద్దీన్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులు పులిశేరు రాజేందర్ వట్టే తిరుపతి రెడ్డి కంచ ప్రభాకర్ భిక్షపతి మాజీ ఉపసర్పంచ్ కాసాని రమేష్ సతీష్ కరుణాకర్ సీనియర్ నాయకులు అందె వెంకటేశ్వర్లు పెరుమాండ్ల మల్లారెడ్డి బల్గురి నరేందర్ రెడ్డి వట్టె శ్రీనివాస్ రెడ్డి వీరు నాయక్ ముత్యం భద్రయ్య బాలు నాయక్ బీమా ఆకుల అశోక్ షేక్ కాయజ్ ఒంటరి రాజు అశోక్ తేజవత్ శివ కరెడ్ల శివ బాధవత్ దేవా సేవియ ఇస్లావత్ స్వామ్యా కరెడ్ల రవి బీమా లాల కొత్త ఎల్లయ్య మహిళలు ఈర్ల అనూష వెంకటమ్మ సుజాత ఆగమ్మ స్వరూప ఫాతిమా ఆయా గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :** పేదింటి ఆడ పిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉన్నారు అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని ఎం.పీ.డీ.వో క్షేత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను (21) మందికి అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి %ఞ% షాదీ ముబారక్ పథకాల అమలులో భాగంగా ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రాధాన్య లక్ష్యాలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల కూతుళ్ల పెళ్లికి సహాయం చేయడం కోసం కళ్యాణలక్ష్మి %ఞ% షాదీ ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా వివాహ ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించడమే మా లక్ష్యం. ప్రతి అరత గల బ్ధిదారునికి ఈ పథకం అందేలా నిరంతరం పనిచేస్తున్నాం. ఏదైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించండి. అరులైన ప్రతి ఒక్కరికీ పథకాన్ని అందించేందుకుప్రభుత్వం కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయకు. రాయపర్తి మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనగర్ ఆలయ చైర్మన్ కృష్ణమాచారి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవం






**హసన్ పర్తి, ఏప్రిల్-01(ప్రజాజ్యోతి) :** ఎస్ ఆర్ యూనివర్సిటీ మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) సంయుక్తంగా 2024-2025 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఏప్రిల్ 1, 2025న జెడ్పిహెచ్ఎస్, ఎల్లాపూర్‌లో ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 7, 2025 వరకు కొన సాగనున్న ఈ శిబిరం విద్యార్థులలో సామాజిక బాధ్యత, సమాజానికి సేవ మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. కె. రవీందర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక శిబిరం విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవా భావాన్ని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనే ప్రేరణను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛతా డ్రైవ్‌లు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, స్థానిక ప్రజల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యూనివర్సిటీ యాజమాన్యం, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ కృషిని అంకితం చేయాలని సంకల్పించారు. ఎస్ఆర్ యూనివర్సిటీ యొక్క సామాజిక బాధ్యత, సమాజ సేవ పట్ల నిబద్ధతకు ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రామాణికంగా నిలుస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా. ఆర్. అర్చన రెడ్డి, రిజిస్ట్రార్, డా.జి.భూపాల్ రాజ్, డీన్, సోఏ, డా. ఎ.వి.వి. సుధాకర్, డీన్, ఎస్‌డబ్ల్యూ, డా.కె.రవీందర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, మి.పి.సంపత్, హెడ్ మాస్టర్, జెడ్పిహెచ్ఎస్ ఎల్లాపూర్, డా. ఆర్. భార్గవ, మెడికల్ ఆఫీసర్, హసన్‌పర్తి మండలం, శ్రీమతి జి. దివ్య రాణి, కార్పొరేటర్, 65వ డివిజన్, శ్రీమతి కె. అరుణ, జెడ్పిహెచ్ఎస్ కమిటీ చైర్‌పర్సన్, ఎల్లాపూర్, వై. ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి & ఎస్సీ విభాగం, హన్మకొండ జిల్లా, ఎన్. సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎల్లాపూర్, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, దుర్గాప్రసాద్, కుమారస్వామి, భిక్షపతి, బన్నీ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ విషయములో మెజార్టీ క్రెడిట్ కేంద్రానిదే

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్..





**ఎల్కతుర్తి ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగాది తర్వాత ప్రజలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది అని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం మరి సన్న బియ్యం విషయంలో ఎవరి క్రెడిట్ ఎంత అంటే కేంద్రం ఎంత ఖర్చు చేస్తుంది అనే విషయాన్ని ప్రజలకు ఎందుకు మీరు రాష్ట్ర ప్రభుత్వం చెప్పడానికి సంకోచిస్తుంది సొమ్ము ఒకడిది సోకొకరిది ల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ముందు తమ కాంగ్రెస్ పార్టీ నాయకుల పెక్సీలు పెట్టి గ్రామంలోని తమ పార్టీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలచే పంపిణీ జరపడం ప్రభుత్వానికి సిగ్గుచేటు సన్న బియ్యం పంపిన పథకంలో ఒక కిలో బియ్యం కు 40 రూపాయల ఖర్చు కేంద్రం భరించగా పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడుతుంది పేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది రాష్ట్రం ఎంత ఇస్తుందని విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అసలు కరోనా నుండి కేంద్ర ప్రభుత్వమే గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలకు అన్ని విధాల సహకారంతో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం వచ్చేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం అందించడం జరిగిందని మర్చిపోవద్దు కనీసం రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్ ఫోటోలు పెట్టకపోగా రాజకీయ కోణంలో రేషన్ షాప్ లో వారి పార్టీ కి సంబంధించిన వ్యక్తులచే బియ్యం పంపిణీ చేయడాన్ని గమనిస్తూ జిల్లా కలెక్టర్ గారు కచ్చితంగా రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన కచ్చితంగా నిలదీస్తాం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం తక్షణమే రేషన్ షాపులో ప్రధానమంత్రి మోడీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోలు పెట్టాలని భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండలం తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి.సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. ముష్కె వెంకటేష్ యాదవ్. జనగాని కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్. చిదురల వెంకటేష్.నాంపల్లి అశోక్. కోడెం రమేష్. ఎర్రగొల్ల రాజు.తోట మల్లయ్య .అల్లి కుమారస్వామి .ఠాగూర్ శ్యాంసింగ్. వేల్పుల శ్రీనివాస్.బొక్కలపాటి కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములవేలాన్ని ఆపాలి

● యూనివర్సిటీ విద్యార్థులు నాయకులపై పెట్టిన కేసులను కొట్టివేయాలి

● తొర్రూర్ లో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు



**తొర్రూరు, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేసి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులను మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని, సోమవారం జరిగినటువంటి యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలనలో కూడా యూనివర్సిటీ భూములు అమ్ముకునే పరిస్థితి తప్పడం లేదని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. హెచ్ యుసి యూనివర్సిటీ భూమిని వేలం పాట ద్వారా అమ్మకానికి పెట్టడం చాలా దురదృష్టకరమని, సోమవారం విద్యార్థులను విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం, సోమ అర్ధరాత్రి నుంచి సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు అన్నారు.

ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల వేలం ఆపి విద్యార్థి సంఘం నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారందరిని బేసరత్తుగా వెంటనే విడుదల చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనకాడమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్ ఎస్ఎఫ్ఐ తొరూర్ మండల అధ్యక్షులు కళ్యాణి ఆకాష్, మండల ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ● పేదవారి ఆత్మగౌరవానికి సన్న బియ్యం పథకం

● ఒక్క రేషన్ కార్డు అయిన ఇవ్వనీ గత ప్రభుత్వాలు ● మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం





**పాలకుర్తి నియోజకవర్గం,** రాయపర్తి మండల కేంద్రంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని రాయపర్తి మండల కేంద్రంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పథకం ద్వారా తమ కుటుంబాలకు మేలుచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపుదిద్దుకోవాలి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చాం. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు నెలకు సరిపడా నాణ్యమైన బియ్యం ఉచితంగా పొందగలుగుతారు. ఈ పథకాన్ని రైతులకు, వినియోగదారులకు లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బియ్యం సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా, అరత కలిగిన ప్రతి వ్యక్తికి నాణ్యమైన ధాన్యం అందేలా పర్యవేక్షణ జరుగుతుంది. గతంలో పాలించిన పాలకులు ఎన్నడు సన్నబియ్యం ఇవ్వలేదని ప్రజలు తినలేక ఇబ్బందులు పడ్డారని, వారి ఆత్మ గౌరవాన్ని కాపాడేలే సన్నబియ్యం సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన అన్నారు.



## పెంబర్తిలో అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**హసన్ పర్తి, ఏప్రిల్-01(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు పెంబర్తి గ్రామం లో ఆరు గ్యారంటీ లో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎస్సీ విభాగం బందెల రాజభద్రయ్య, అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్, మాజీ సర్పంచ్ జోరక పూల, కొయ్యడసునీల్ దేవరాజు, సౌరంసాంబయ్య, సుధాకర్, చరణ్, తాళ్లపెల్లి గోపాల్, నాగరాజు, మహేందర్, రాజబాబు, విజయ్ కుమార్, సుజిత్ బాబు, రాజయ్య,రేషన్ డీలర్ సదయ్య, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కనక దుర్గ అమ్మవారికి ఘనంగా పంచామృత అభిషేకం





**స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 01 నియోజకవర్గ రిపోర్టర్ ప్రజాజ్యోతి :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం మావురపు రాజశేఖర్-గీత, రాపోలు శేషారెడ్డి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల తో అమ్మవారికి పంచామృతాభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య,రాపోలు శేషారెడ్డి, పండుగ కనకయ్య, పర్శ రాజు, మావురపు రాజశేఖర్, ఎడమ నాగరాజు, అక్కెనపల్లి రాములు, పండుగ ఉప్పలయ్య, పోలు వికాస్, నారబోయిన గోపాల్, నీల శ్రీనివాస్, పండుగ రాజేందర్, పర్శ క్రాంతి,నారబోయిన వెంకటయ్య, కుసుమ రవి, మల్లాచారీ, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడము అభినందనీయం

● రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి



**రఘునాథపల్లి. ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి :** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత. పూర్వ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని. మరిన్ని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలని వారు కోరారు. ఉపేందర్ గుప్తా అనేక సేవా కార్యక్రమం చేపడుతూ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కూరెళ్ల వేద కుమార్ గుప్తా, కొమ్మారెడ్డి రాజిరెడ్డి,సాయిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన పలు పార్టీల నేతలు



**దేవరుప్పుల ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలం చిప్పరాళ్ల బండ తండా గ్రామానికి చెందిన పలు పార్టీల నేతలు మండల అధ్యక్షులు పెద్దగౌని రాజు ఆధ్వర్యంలో నేడు బీజేపీలో చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. వారు మాట్లాడుతూ దేశం ప్రగతి పదంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పాలన, బీజేపి సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో జరుపుల నర్సింహా, దారావత్ శ్రీనివాస్, దాసర్ల రాజ్ కుమార్, దరావత్ సురేందర్, దరావత్ రవి, దాసర్ల కిష్టయ్య, దాసర్ల నాగయ్య, దాసర్ల వెంకన్న, జరుపుల దేవా నాయక్, జరుపుల చంద్రు, దారావత్ నరసింహ, భూక్యా రవీందర్, దాసర్ల కనకయ్య ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, మహేష్, యువమోర్చా నాయకులు కరుణాకర్, అన్వేష్ తదితరులున్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి

● అరెస్ట్ అయిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులను విడుదల చేయాలి



**చెన్నారావుపేట ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట, గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులను అప్పజెప్పడం సరైన పద్ధతి కాదని భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలను గాడిన పడేసే విధంగా ఉందని తప్పుడు ఆలోచన పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. జెసిబి లతో భూములను మొత్తం చదును చేస్తూ అడ్డు వచ్చినా యూనివర్సిటీ విద్యార్థులపై అక్రమాల కేసులు పెట్టి దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు అలాగే ఈరోజు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జన్ను రమేష్, కుక్కల సతీష్ ఈరోజు పోలీసు అధికారులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా ఉద్యమాలు చేసే నాయకులపై కేసులు పెట్టడం, ప్రశ్నించే గొంతుకులను అణిచివేయడం అరెస్టు అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బదాసి అశోక్, జనార్దన్ రెడ్డి, బిల్లా భూపాల్ రెడ్డి, యాకయ్య, మొర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చండూరు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): చండూరు మండలంలోని ఉడుతలపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కావలి



కల్పన ఆమె భర్త అయినా చిరంజీవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం ఇట్టి కార్యక్రమంలో గంట. తులసయ్య . బుషిపాక శంకర్ మేరుగు యాదయ్య . కావలి నాగేంద్రబాబు పగడాల నాగరాజు కారింగ్ నాగేష్. కావలి పరమేష్ బండమీది నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

తుంగతుర్తి, ఏప్రిల్ 1,(ప్రజా జ్యోతి): ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్పార్టీ దని వెంపటి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.తెలంగాణ అకాంక్షల విషయంలో కూడా సమకాలీన సాక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ పథకం నిలిచిందని చెప్పారు. పేదల ఆకలి



తీర్చాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి రుజువు చేసిందని, సన్న బియ్యం రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య,ఉపాధ్యక్షుడు మూరగుండ్ల వీరయ్య, కొండ వెంకన్న, సూదగాని రాజయ్య,పులుగుజ్జ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, కొండగడుపుల ముత్తయ్య, ఎల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన దాయం ఝాన్సీ రాజు రెడ్డి

తుంగతుర్తి, ఏప్రిల్ 1,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండకు చెందిన ప్రముఖ న్యాయవాది గుగులోతు రాజారాం తల్లి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఝాన్సీ రెడ్డితో పాటు ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఐతరాజు అంజయ్య, భాష బోయిన వెంకన్న తదితరులు నివాళులర్పించారు.

## దంతూరులో సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ


భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) మండలంలోని దంతూరు గ్రామానికి చెందిన సిద్ధగోని మల్లయ్య అనారోగ్యంతో



బాధపడుతుండగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం 34 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మంజూరు చేయగా అట్టి చెక్కును కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుగంటి రవీందర్ ఆధ్వర్యంలో బాధితుడికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్ నాయకులు మాకోలుశ్రీనివాస్ యాదవ్ చంద్రయ్య గోరుగంటి సాయి కుమార్ బాలయ్య నరసమ్మ శ్రీశైలం అనిల్ గోపాల్ శివ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం.. 7 లక్షల అస్తి నష్టం

మిర్యాలగూడ,ఏప్రిల్ 01,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమీపంలో లక్ష్మి ఫ్యాషన్ బోటిక్ లో మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం షాపు తెరిచేందు కు నిర్వాహకులు పోలిశెట్టి సక్కుబాయి రాగా లోపలి నుంచి పొగలు వస్తుండటం చూసి షట్టర్లు తీసి విద్యుత్ సరఫరా తొలగించి, నీళ్ళు చల్లి



మంటలను ఆర్పారు. షాపులో మగ్గం వేసేందుకు ఉంచిన చీరెలు, బ్లౌజులు, ఇతర దుస్తులు,వాటి తోపాటు గా షాపులో జీరాక్స్ మిషన్, లామినే షన్ మిషన్లు కాలిపోయా యి. సుమారు 7 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహ కురాలు పోలిశెట్టి సక్కు బాయి తెలిపారు. అగ్నిమా పక కేంద్రానికి సమాచారం అందించారు. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# చారిత్రాత్మకం కాంగ్రెస్ ప్రభుత్వ సన్నబియ్యం పథకం

### టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు
### పేదలకు పట్టెడన్నం తో కడుపు నింపేందుకు సన్న బియ్యం
### కోదాడలో సన్న బియ్యం సంబరాలు

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి): దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల ద్వారా పేదలకు కాంగ్రెస్



ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మి నారాయణ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు మంగళవారం కోదాడ పట్టణంలోని నయనగర్ 13వ వార్డులో ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ తో కలిసి రేషన్ డీలర్ రాజేందర్ రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదలకు పట్టేడు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ప్రారంభించేందుకు హుజూర్నగర్ రావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ రేషన్ డీలర్లు సన్న బియ్యం పథకాన్ని ఎటువంటి అవకతకులు లేకుండా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిటి రామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మాజీ సర్పంచ్ పార సీతయ్య, టి పి సి సి ప్రచార కమిటీ కన్వీనర్ కె ఎల్ ఎన్ ప్రసాద్, వార్డు మహిళా నాయకురాలు నాగమల్లేశ్వరి, మాజీ వార్డు సభ్యులు డాక్టర్ బ్రహ్మం, యేసయ్య డీలర్ రాజేందర్ తదితరులు ఉన్నారు. సాయిబాబా థియేటర్ ఏరియాలో.... కోదాడ పట్టణంలోని సాయిబాబా థియేటర్ వీధిలో షాప్ నెంబర్ 3 డీలర్ కే శ్రీనివాస్ డీలర్ రేషన్ షాపులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇళ్ల లో ప్రతిరోజు పండగ వాతావరణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఈ పథకం ప్రారంభించారనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబడి కర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వేలాద్రి మైస రమేష్, కందర బోయిన వీర స్వామి, డీలర్ కే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కోదాడ పట్టణంలోని 34, 35 వార్డుల్లో డీలర్ షాప్ నెంబర్ 9 డీలర్ ఎర్ర లక్ష్మి రేషన్ దుకాణంలో ప్రతిష్టాత్మక సన్న బియ్యం పథకం టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ మాజీ కౌన్సిలర్ గంధం గిరి లు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉగాది రంజాన్ తర్వాత సన్న బియ్యం పండుగ జరుగుతుందన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం పథకం దేశంలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు చింత బాబు మాదిగ గుండె పొంగు రమేష్ ఎర్ర శ్రీనివాసరావు వంశీ గుండె పొంగు రమేష్ ఎర్ర నాగభూషణం పలువురు నాయకులు ఉన్నారు.

## ప్రతి పేదవాడి ఇంట్లో సన్న బియ్యంతోనే అన్నం

### -నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి): ప్రతి పేదవాడికి పండుగ రోజే కాకుండా ప్రతిరోజు ఇంట్లో సన్నబియ్యంతోనే అన్నం తినాలన్న ఉద్దేశంతోనే అత్యంత



ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం పథకాన్ని తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి విజయవంతం చేసే దిశగా సన్న బియ్యం పంపిణీ పథకాన్న ప్రారంభినట్లు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం తెలిపారు. మంగళవారం నిడమనూరు మండలంలోని ఊ ట్కూ రు , పా ర్వ తీ పు రం , రా జ న్న గూ డెం , నందికొండవారిగూడెం,నారమ్మగూడెం, వెంగన్న గూడెం,గుంటిపల్లి ,వివిధ గ్రామాలల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం పేదలకు అట్టడుగు వర్గాల ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేసినట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు.అదేవిధంగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని ఆలోచన చాలా గొప్పదని రేవంత్ రెడ్డి కీ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి వల్లభ్ రెడ్డి,నిడమనూరు మాజీ జెడ్పిటిసినందికొండ మట్టా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



యదుళ్ల నర్సిరెడ్డి,పిసిసి డెడికేట్ ముంగి శివ మారయ్య ,కొండాశ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,మల్కాసుగుణ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు నర్సింగ్ కృష్ణయ్య, విజయ్,గ్రామ నాయకులు జనార్ధన్,కరుణాకర్ రెడ్డి, జానీ పాషా ,యాదగిరి ,పద్మనాభ, మర్రి మల్లయ్య ,రేషన్ డీలర్లు సైదాచారి,జ్యోతి వెంకన్న,మధన్ మోహన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ రెడ్డి, నాగిరెడ్డి, బత్తుల అశోక్,కార్యకర్తలు, గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమం

### ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పేదోడికి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది

కోదాడ టౌన్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి): భారతదేశ చరిత్రలోనే పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం నిజంగా చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా... మంగళవారం కోదాడ పట్టణంలోని 31 వ వార్డులో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం పేదవాళ్లకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం%శ్రీ% హుజూర్నగర్





నియోజకవర్గ మఠంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం ప్రారంభించడం నిజంగా అభినందనీయమన్నారు. ఓ మంచి కార్యక్రమానికి హుజూర్నగర్ వేదిక కావడం శుభ సూచకమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదిగో ఇస్తున్నాం అదిగో తెస్తున్నామంటూ సన్న బియ్యం పంపిణీ చేయకుండా కాలం వెళ్ళదీసిందని కాంగ్రెస్ పార్టీ అలా కాకుండా వచ్చిన ఏడాదిన్నరలోపే బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాట నిలబడిందన్నారు. ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి పథకాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తమ పని చేసుకుంటూ వెళుతుందన్నారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లుమదార్ ఆళ్ల భాగ్యరాజ్ కాలంగి రామారావు తిపిరిశెట్టి సుశీల రాజు నెమ్మది దేవమని ప్రకాష్ బాబు సుంకర నాగయ్య రేవూరి సత్యం, పాల్గొన్నారు.

## కోట్లాది పేదల ఆకలి తీర్చే సన్న బియ్యం

### ఆత్మగౌరవాన్ని ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు
### పేదల కలను సహకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే పథకం
### సన్న బియ్యం పంపిణీ పథకాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, ఏప్రిల్ 1, (ప్రజా జ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా కోట్లాదిమంది పేదల ఆకలి తీర్చడమే కాకుండా ఆత్మగౌరంతో బతకడానికి ఇందిరమ్మ ఇళ్ల ను తీసుకువచ్చిన ఘనత ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 15 లో తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు సన్న బియ్యం ఆకలి తీర్చడంతోపాటు,ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచుతున్నాడని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో ఉండడానికి ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టడమే కాకుండా, సన్న బియ్యం పథకం ద్వారా వసతి గృహాలు, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని వినియోగిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేదవాడి కంచంలోకి సన్నబియ్యం బువ్వ రావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది అన్నారు.రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.

రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తూ అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.పేదలు దొడ్డు బియ్యం తినలేరు, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు.పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని అన్నారు. ఈసారి యాసంగి లో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రైతుల శ్రమ ఎక్కడికీ పోదని, ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామన్నారు.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్న వడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని, రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్,మండల అధ్యక్షుడు దొంగరీ గోవర్ధన్, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, తప్పట్ల శంకర్, బొడ్డు వెంకట్, పసుల అశోక్, మిరియాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం

తుంగతుర్తి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ



రాజీరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదగాని రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, డీలర్ అబ్బ గాని వెంకన్న , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ఎల్లారెడ్డి ఏప్రిల్-1(ప్రజా జ్యోతి) పేద ప్రజలందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని లింగారెడ్డిపేట్ రేషన్ షాప్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా హుజూర్ నగర్ లోని సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించారని. ఇప్పటివరకు రేషన్ షాపులలో పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు తినకుండా అమ్ముకుంతడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. సన్న బియ్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుండడంతో సన్నధాన్యం రైతులు పండించేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. పేద ప్రజల దృష్టిలో పెట్టుకొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటిసి సామిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, విద్యాసాగర్,సుజిత్, శేకావత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం



రాజంపేట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మంగళవారం రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కృష్ణారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. "పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులందరికీ నాణ్యమైన సన్న బియ్యం అందించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గడ్డమీద రాజు, ఎల్లయ్య, యాదగిరి సహా పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ గ్రామ ప్రజల నుంచి సానుకూల స్పందనను రాబట్టింది. గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ చొరవను అభినందించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హామీలను నెరవేర్చడంలో చూపిస్తున్న చొరవ గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పట్ల విశ్వాసాన్ని పెంచుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ఇతర గ్రామాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని కృష్ణారావు సూచించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగం

– పేదల కలలు గాల్లోనే!





రాజంపేట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో ఇల్లు లేని పేదల కోసం గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఈ అసంపూర్తి నిర్మాణాలు మందుబాబులకు అడ్డాగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇల్లు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పించే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రారంభమైంది. అయితే, నిర్మాణ పనులు సగంలోనే ఆగిపోవడంతో ఈ ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. రాత్రివేళల్లో కొందరు అసాంఘిక వ్యక్తులు ఈ ఇండ్లలోకి చొరబడి మద్యం సేవిస్తుండటం స్థానికులకు కంటగింపుగా మారింది. దీంతో ఈ ప్రాంతంలో అసురక్షిత వాతావరణం నెలకొందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హడావుడిగా పనులు మొదలుపెట్టి, పూర్తి చేయకుండా వదిలేసింది. ఇప్పుడు ఈ ఇండ్లు మందుబాబులకు ఆశ్రయంగా మారాయి. వెంటనే పనులు పూర్తి చేసి నిజమైన అర్హులకు ఇవ్వాలి, అని రాజంపేట గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ అంశంపై అధికారుల స్పందన ఇంకా రాలేదని స్థానికులు అంటున్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయితే వందలాది నిరుపేద కుటుంబాలకు ఆశ్రయం లభిస్తుంది. అయితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పథకం ఉద్దేశ్యం నీరుగారిపోతోంది, అని వారు ఆరోపిస్తున్నారు. మా సొంత ఇంటి కలను నెరవేర్చాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలి, అని ఓ గ్రామస్థుడు వాపోయాడు. ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. వెంటనే అధికారుల విచారణ జరిపించి, పనులను పూర్తి చేయాలి, అని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారుల నుండి ఇంకా స్పందన రాకపోవడం గమనార్హం.

## బండ రామేశ్వర పల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం

– 27 యూనిట్ల రక్త సేకరణ – రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేత






పాల్వంచ ప్రజాజ్యోతి ఏప్రిల్ 1. పాల్వంచ మండలం బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త విలువల కొరత కారణంగా మాజీ సర్పంచ్ భాశెట్టి మీనా నాగరాజు సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు లేకపోవడంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని, రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు,ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాశెట్టి నాగరాజును సన్మానించడం జరిగింది. 27 యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాన సమూహ ఉపాధ్యక్షులు వెంకటరమణ, టెక్నీషియన్లు అమర్ ప్రమోద్, నాయక్, పోషెట్టి, ఫయాజ్ గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్



రెంజల్, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని వివిధ గ్రామస్తులు నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువత దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ,యువతకు ప్రత్యేకంగా రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా అమలవుతుందని ఆయన తెలియజేశారు. యువత వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకన్ని తీసుకోవచ్చారని ఆయన పేర్కొన్నారు. ఆరు సూచనలతో ఆర్థిక మద్దతు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు వేల, కోట్ల, రూపాయల సహాయంతో ఉపాధి అవకాశాలు అందచేయునట్లు ఆయన తెలియజేశారు. అలాగే ఈ దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ, యువకులు, సద్వినియోగం చేసుకొని తమ యొక్క భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు.

## ఐకెపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మాజీ ఎంపీపీ



రెంజల్ ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1.రెంజల్ మండలంలోని పలు గ్రామాలు దండిగుట్ట,కూనేపల్లి, రెంజల్, నీల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఏపీఎం చిన్నయ్య,ఎంపీవో రఫీక్, నాయకులు జావిదోద్దీన్, సాయి రెడ్డి, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, సాయ గౌడ్, రాజు, రాఘవచారి, అనిల్, రఘు,శ్రీనివాస్, ఇందిరా, లక్ష్మి, మహిళా సంఘాల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోచారం శ్రీనివాసరెడ్డి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1. పేదవారికి సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని చౌక ధరల దుకాణాల నుండి పంపిణీకి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని 27 వ నెంబర్ , కొల్లూరు లోని 10 వ నెంబర్ చౌక ధరల (రేషన్ షాప్) దుకాణాలలో నేటి నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిరుపేద వర్గాల ప్రజలు సన్న బియ్యంతో భోజనం చేయాలనే ప్రభుత్వ సంకల్పంతో ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 2,53,303 మందికి సన్న బియ్యం పంపిణీ తో లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధదారురాలు కోటగిరి నాగమణి మాట్లాడుతూ, పేదవారి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టీ అమలు పరుస్తున్నదని, కడుపునిండా తెల్ల సన్న బియ్యం పంపిణీ చేయడం అదృష్టమని, పేద వారి కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు అమలు చేసి మా బతుకులు సల్లంగ సూడాలని కోరారు. బాన్సువాడ కు చెందిన ముర్రగల్ల పద్మ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం మా పేద వారి అదృష్టమని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరచి పేదవారి కష్టాలు తీర్చాలని అన్నారు.

## ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

– సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1.హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి సోమవారం పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

## పాపన్న వర్ధంతిని అన్ని గ్రామాలలో నిర్వహించాలి

– రంగోళ్ళమురళి గౌడ్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతిని కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలలో జరపాలని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ కు సమకాలికుడైన పాపన్న మహారాజ్ గోల్కొండ కోట తోపాటు తెలంగాణలోని 32 కోటలను జయించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించారని తెలిపారు. ఏప్రిల్ రెండవ తేదీన అన్ని గ్రామాలలో బహుజనులందరూ కలిసి వర్ధంతి జరపాలని పిలుపునిచ్చారు.

## పీఠాధిపతుల ఆధ్వర్యంలో హనుమాన్ స్వాముల దీక్ష!





ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 01. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ విద్యాజ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ పీఠాదిపతులు వారి ఆధ్వర్యంలో అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్షా సేవా సమితి వారు ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల 16వ సామూహిక మహా మండల పూజ మరియు విశ్వశాంతి కొరకు సుదర్శన సహిత అష్టోత్తర (108) శత కుండాత్మక 158వ హనుమాన్ మహాయజ్ఞం కార్యక్రమానికి సతీమణి శ్రీమతి పోచారం పుష్ప తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న శ్రీ పోచారం శంభురెడ్డి – ప్రేమల, శ్రీ పరిగే వెంకట్ రామ్ రెడ్డి – అరుణ, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి – సోనీ దంపతులు ఈ హనుమాన్ మండల పూజలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్





నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నిమండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ సన్నబియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారునుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని. ప్రభుత్వం రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా చేసిందన్నారు. మండలంలోని 26 రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని తీసుకువెళ్లాలన్నారు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తారని, సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య ,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ నగేష్, తాండూర్ గ్రామ అధ్యక్షులు ముత్యాల దేవకుమార్, నాయకులు నర్సింహారెడ్డి, సంజీవులు, జీవరత్నం, సంగయ్య, హైమద్, బాబు మధు సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

జగదేవపూర్:ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన రాచకొండ బచ్చమ్మ గారి కుటుంబాన్ని మంగళవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు



పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, రాచకొండ యాదగిరి, నాయకులు దాచారం కనకయ్య, బత్తిని శ్రీనివాస్ నర్సింలు, బచ్చలి భాస్కర్, ప్రశాంత్ ,రాచకొండ సీతయ్య, వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల నర్సింహులు, సన్నీ , శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం పథకం దరఖాస్తును అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్ ఏప్రిల్1 ప్రజా జ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం గజ్వేల్ విలేఖరుల పత్రిక ప్రకటన ద్వారా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరాడు. ఈ



సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యువ వికాసం పథకం దరఖాస్తు తేదీ ఈ నెల 14 వరకు పెంచిందన్నారు , ఈ పథకాన్నికి ఎస్సీ,ఎస్టీ మైనార్టీ లు, ఓబీసీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఈ పథకంలో 75 స్కీం లు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారునికి కావలసిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్,కులం ఆదాయం సర్టిఫికెట్, పాన్ కార్డ్, పాస్ ఫోటో,మీ ఫోన్ నెంబర్ తో మీ సేవలో ద్వారా అందరూ దరఖాస్తు చేసుకొని స్వయం ఉపాధిపై ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో నారాయణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్'లో చలివేంద్రం ప్రారంభం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్'లో ఆనంద్ సేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ మేరకు మంగళవారం



చలివేంద్రాన్ని మునిగల పద్మ రంగయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో బస్టాడ్'లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతిరోజు ఆర్టీసీ బస్టాండ్ నుండి వందలాదిమంది ప్రయాణాలు సాగిస్తారని బస్టాండులో త్రాగునీరు అందుబాటులో లేక ఎంతోమంది వృద్దులు,పిల్లలు అల్లాడుతున్నారు.ప్రతి ఏడది లాగే వేసవికాలంలో వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని నీటిని అందజేస్తున్నట్లు తెలియజేశారు.అనంతరం పరువురు ప్రయాణికులకు త్రాగేందుకు చల్లటి నీటిని అందించారు.కార్యక్రమంలో ప్రేమ్ సాగర్,వీరప్ప,సంజీవ్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణంలో గల ముసానగర్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వం (పౌర సరఫరాల శాఖ) రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను ప్రారంభించిన



తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబా లకు నాణ్యమైన బియ్యాన్ని అందించా లనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో రవీందర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం. నర్సింహులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ వైస్ యం.పి.పి.వి. రాములు, జమిలాలోద్దిన్, శుక్లనర్ధన్ రెడ్డి,సుభాష్ రెడ్డి, అక్బర్, మల్లారెడ్డి, గుండా రెడ్డి, ఖాసీంపూర్ మాజీ యం.పి.టి.సి రాజు, ఇమామ్ పటేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

సిద్ధిపేట (ప్రజా జ్యోతి )

తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలకు నేటి నుంచి ప్రతి నెల సన్న బియ్యం అందజేస్తాం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో 10. 14.34. 43



కాంగ్రెస్ ది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని వార్డులలో రేషన్ కార్డు దారులకు డిసిఎస్వో తనుజ రెవెన్యూ అధికారులతో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ కార్డులో ఉన్న వ్యక్తులకు ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున బియ్యాన్ని అందజేస్తాము అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా ఉండేందుకే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారని అన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సాహోసపేతమైన నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తాం అన్న ఆలోచన కూడా లేకుండా పోయింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తాము అని అన్నారు. అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు బొమ్మల యాదగిరి. మార్క సతీష్ గౌడ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి ఆలకుంట మహేందర్ ప్యాయ్యావుల ఎల్లం పూర్ణిమ బుచ్చిరెడ్డి కలిముద్దీన్ గయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మజార్ మలిక్ సలీం చెంది శీను అరవింద్ ఎర్రబోయిన రాజిరెడ్డి రాకేష్ సన్న రజిని నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## – అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణి
## – ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి

జగదేవపూర్:ఏప్రిల్01(ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేదలపై చిత్తశుద్ధి తో ప్రతి పేదవాడు పేదవాడిగానే మరణించద్దు ప్రతి పేదవాడి



కనీస అవసరమైన తినే తిండి విషయంలో పేద వాడి కలగా మిగిలిపోయిన సన్నబియ్యం తినాలానే కోరిక దశబ్దల కళ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చరన్నారని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జగదేవపూర్ లో రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. పేదలు కొన్ని ఏళ్లుగా దొడ్డు బియ్యంతోనే కుటుంబ పోషణ నిర్వహించుకున్నారని ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తామని ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నేడు నిజం చేసిరని ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. అలాగే నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. యువత ఉపాధి పొందాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు నిరుద్యోగులు రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ మల్లేశం, పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి ,మాజీ ప్రజా ప్రతినిధులు మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, కరుణాకర్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మునీర్, నాయకులు అమరరామ్, శ్రీనివాసరావు, రాజు, వెంకటేశ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజుకు గోటి తలంబ్రాలు అందజేసిన దుబ్బాక బాలాజీ దేవాలయం

## భద్రాచల రామయ్య కల్యానానికి దుబ్బాక నుండి 50కిలోలు కళశాలలో గోటి తాలంబ్రాలు అందజేసిన కమిటీ సభ్యులు
## రామభక్తిలో ముందున్న దుబ్బాక: రామకోటి రామరాజు

రాయపోల్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి

శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల రామయ్య కల్యానానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలని సంకల్ప దీక్షతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులచే రామనామ స్మరణ చేపిస్తు గోటి తలంబ్రాలు సిద్ధం చేపించారు. మంగళవారం వారం దుబ్బాక బాలాజీ దేవాలయాలో గోటి తలంబ్రాలకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు జరిపి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి 50కిలోల గోటి తలంబ్రాలు అందించారు. దుబ్బాక చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాది భక్తులు వడ్లను ఓలిచి అందించిన్నవి. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కల్యానానికి ముచ్చటగా మూడోసారి అందజేస్తున్నామన్నారు. మొదటి సారి 20కిలోలు, రెండోసారి 150కిలోలు, ఇప్పుడు మూడోసారి 250కిలోలు అందజేస్తామన్నారు. ప్రతి గ్రామాన్ని రామనామంతో తట్టి లేపానని వారిలో రామభక్తిని నెలకొల్పానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆచ్చి లక్ష్మీ నర్సింహ ఆచార్య, చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, వైస్ చైర్మన్



చింత నాగేందర్, కార్యదర్శి రాజు, ఆలయ పతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ

## –అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ

తొగుట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం మంగళవారం



రోజున తొగుట మండలం కాన్గల్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. నేడు ఈ ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో చూస్తున్నాము. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని కడుపు నింపుతుండు. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను నేటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని పేద వర్గాలకు తినిపిస్తుండు. పేదలపై చిత్తశుద్ధితో ప్రతి పేదవాడు పేదవాడి గానే మరణించద్దు ప్రతి పేదవాడి కనీస అవసరమైన. తినే తిండి విషయంలో పేదవాడి కలగా మిగిలిపోయిన సన్న బియ్యం తినాలని కోరిక దశాబ్దల కళ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేటి నుండి రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు ఉన్నవాళ్లు అందరూ ఈ సన్న బియ్యం పొందబోతున్నారని గత ప్రభుత్వంలో ఇస్తున్న దొడ్డు బియాన్ని రేషన్ షాప్ ల వారితో అక్రమంగా కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని మిల్లర్ల మాఫియా రీసైకిలింగ్ చేసి ప్రభుత్వానికి కిలో 40 రూపాయలకు అమ్మి వాటితో కోట్లకు పడిగెత్తారు... అప్పటి ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై కోట్లను దోచుకున్నారని . పేదోనికి నాలుగు మెతుకులు పెట్టలేకపోయారని భావించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని మిల్లర్ల దోపిడీపై ఉక్కు పాదం మోపిందని దాని ద్వారా తెలంగాణలోని తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిల్లోల సన్నబియాని ఉచితంగా పంపిణీ చేస్తుందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లకు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

## సరిహద్దులో నుండి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిఘా కట్టుదిట్టం చేయాలి
## ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్, సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )

మంగళవారం జహీరాబాద్ టౌన్, రూరల్ మరియు కోహీర్ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ.. హిస్టరీ షీటర్ లను







రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ.. రికార్డ్లలో అప్ డేట్ చేయాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ముఖ్యంగా మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్ హెచ్ ఓ కు సూచనలు చేశారు. రాష్ట్ర సరిహద్దు పోలీసు స్టేషన్ లైన కోహీర్ జహీరాబాద్ మరియు చిరాగ్ పల్లి ప్రాంతాల నుండి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిఘా కట్టుదిట్టం చేయాలని డియస్పీ కి సూచలనలు చేశారు. సరిహద్దు ప్రాంతాలలో మరియు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతా లను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేసే విధంగా చూడాలని అన్నారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల నివారణ కై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఒ కు సూచనలు చేశారు. హిస్టరీ షీటర్లు, సంఘవిద్రోహ శక్తులు, అల్లరి మూకలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎవరైన చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగు తుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డియస్పీ రామ్ మోహన్ రెడ్డి, సిఐ శివలింగం, ఉన్నారు.

## రేవంత్ రెడ్డిపై అసహనం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ యువ నాయకులు షేక్ సోహెల్

జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )



బీఆర్ఎస్ యువ నాయకులు షేక్ సోహెల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. రైతు భరోసా విషయంలో మరోసారి రేవంత్ రెడ్డి మాట తప్పారంటూ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఇచ్చిన మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిపోయిందన్నారు. దసరాకు ఇస్తామని చెప్పిన నిధులు సంక్రాంతికి కూడా రాలేదని, సంక్రాంతి పోయి ఉగాది వచ్చినా నిధులు విడుదల కాలేదని పేర్కొన్నారు. రైతులు ఎంతగానో ఎదురుచూస్తుంటే వారికి ఈ సారి కూడా నిరాశే మిగిలిందంటూ చేశారు.

# సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన గజం భూమిని కూడా వొదిలే ప్రసక్తే లేదు

## బీఆర్ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాకేష్



జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ లోని యునివర్సిటీలకు చెందినభూముల జోలికి వొస్తే ఊరుకునేది లేదు అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ రాకేష్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాకేష్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వందల ఎకరాల అటవీ ప్రాంత భూములు లోని చెట్లను నరికి వేయ డానికి బుడోజర్లు తెచ్చి విద్యార్థులకు భయబ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు అట్టి యూనివర్సిటి భూము లను బుల్డోజర్ ల సహకారంతో క్లీన్ చేసి భూదందకు తెరలేపింది అని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక బుడోజర్ల ప్రభుత్వమా అని ఎద్దేవ చేసారు. రేవంత్ రెడ్డి తన తమ్ముళ్ళ కోసం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తమ తమ్ముళ్లకు యూనివర్సిటి కి చెందిన ప్రభుత్వ భూములను కట్టబెట్టాలని చూస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వ భూములను అమ్మలని చూస్తే విధ్యార్థు లు చూస్తు ఊరుకోబోరని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విద్యార్థి లోకంతో పెట్టుకున్న ఏ ప్రభుత్వము కూడా మనుగడ సాధించినా దాఖలాలు లేవని అన్నారు. విధ్యార్థులు మరియు ప్రధాన ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పోలీసులద్వారా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధఖాండ సృష్టించి భయాందోళ నకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు పోలీసులు అక్రమ కేసులు పెట్టి విద్యార్థు లను సమస్యల పై పోరాటాలను ఆపేందుకు కుట్రలు పన్నుతున్నారు అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ వర్సిటీలకు చెందినా ఒక్క గజం భూమిని కూడా విడిచి పెట్టే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి పనికి మాలిన చర్యలు మాను కుని సెంట్రల్ యూనివర్సిటి భూముల జోలికి రకూడదని ఒకవేళ ఇదే దుశ్చర్య కు పాల్పడితే బీఆర్ఎస్వీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ నాయకులు ఓంకార్, పరశురాం, ఫయాజ్, మారుతి యాదవ్, రాఘు తేజ, అవెస్, అజీమ్, ఇక్బాల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ 4వ వార్డ్ లో 57 లక్షల 50 వేలతో జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో





నూతనంగా ఏర్పాటు చేయనున్న కరెంటు స్తంభాల ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్,క్యాదసు నాగయ్యా,క్యాదసు నవీన్,ఈశ్వర్, ఏడిఈ జవహర్ నాయక్,కలేం, ఏఈ లు సతీష్,సంతోష్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్,సివిల్ సప్లై డిఎం జితేంద్రప్రసాద్, మునిసిపల్ కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతిలక్ష్మణ్,గొలి శ్రీనివాస్,తాజా మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య,ఎల్. జి రమేష్,గొపి, ఆవారీ గంగాధర్,వద్నాల శ్రీనివాస్ భాస్కరరావు, అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 1,ప్రజా జ్యోతి:
పట్టణంలో టిపిసిసి డెలిగేడ్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు వారి నివాసంలో అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు వారు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.



ఈకార్యక్రమం లో స్టేట్ కిసాన్ సెల్ కోర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా ఫీసర్మెన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్తనారాయణ, మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, సేవాదళ్ స్టేట్ సెక్రెటరీ అందేమారుతీ, కోరుట్ల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వికాస్, జాఫర్, గంగాధర్, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

### సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్,ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):
ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని సుల్తానాబాద్ సీఐ




సుబ్బారెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ వలస నీలయ్య తల్లిదండ్రులు వలస కాంతమ్మ–వీరేశం ల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ఎండాకాలం మంచినీరు చాలా ముఖ్యమైనదని, నీరు ఎక్కువగా సేవించని వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు లయన్స్ క్లబ్ వారిని అభినందిస్తున్నామని అన్నారు. వల్స నీలయ్య మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది కాబట్టి ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో తెలంగాణ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో– ఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు పెరుమండ్ల హర్ష చక్రవర్తి, దావల్ల నరేందర్, ఆడెపు సదానందం,ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా భవన్‌లో ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

### సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ ఎస్సీ సెల్ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ. ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కార్యాలయంలో జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎస్సీ,బీసీ సెల్ సభ్యులను అభినందించారు. వాస్తవంగా లక్ష్మణ్ కుమార్ వారి ప్రజా జీవితాన్ని ఎన్ఎస్ యుఐ కార్యకర్తగా ప్రారంభించారు విద్యార్థి విభాగం నుండి యువజన కాంగ్రెస్ నాయకుడిగా ధర్మారం మండల సభ్యుడిగా ఆనాడు రామగుండం శాసనసభ నుండి మొట్టమొదటిగా పోటీ చేసి ఆశించిన ఫలితం పొందలేనప్పటికీ ఏమాత్రం నిరుత్సాహ పడకుండా అలుపెరుగని పోరాటం చేశారు ఆయన పోరాట స్ఫూర్తిని నేను అభినందిస్తున్నాను అన్నారు వారు రాబోయే భవిష్యత్ కాలంలో రాష్ట్రంలో మంచి గుర్తింపు పొంది రాష్ట్రంలో మంచి నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నాను అని అన్నారు. జీవన్ రెడ్డి 1 వ తేదీ ఏప్రిల్ 2025 ఒక ప్రత్యేకత సంతరించుకుంది మన విశ్వావసు నామ ఉగాది పండుగ తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి పేదలకు నిరుపేద వర్గాలకు పట్టెడన్నం అందించేయబడే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆరంభింప చేయడం జరిగిందో మొదట హుజూర్ నగర్ కేంద్రంలో ప్రారంభించారు. ఏప్రిల్ 1 వ తేదీ 2025 నాడు రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని చౌక ధర దుకాణలలో అన్నింటిలో కూడా ఈరోజు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయడం అది మిత్రులు లక్ష్మణ్ కుమార్ జన్మదినం కావడం దేవుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా రాసి పెడతారు ఉగాది నాడు ప్రారంభించింది కేవలం హుజూర్ నగర్ మాత్రమే పరిమితం అయిందికానీ ఈరోజుది రాష్ట్రమంతా విస్తరించింది సన్న బియ్యం పంపిణీ ఏ రోజు ప్రారంభింప పడింది అంటే ధర్మపురి శాసనసభ్యులు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన రోజు ఆరంభింప పడింది. నిరుపేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ నిరుపేద వర్గాలకు పంపిణీ చేసే కార్యక్రమం లక్ష్మణ్ కుమార్ వారి జన్మదినం రోజున ఆరంభం జరిగిందని వారి జీవితంలో మిగిలిపోతుందని అన్నారుప్రజా పంపిణీ వ్యవస్థ నిరుపేద వర్గాలకు నిత్యావసర వస్తువులు ప్రభుత్వపరంగా పంపిణీ కార్యక్రమం దేశంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని అందరికీ ఉన్నది కానీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమేయూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఆహార భద్రత చట్టాన్ని రూపొందించారు




దానికి అనుగుణంగా పేదవాడికి పట్టడం అన్నం కల్పింప చేద్దాం ప్రధానంగా నిత్యవసర వస్తు బియ్యం ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత ఎవరి వాటా అనేది కాదు ఇందులో ప్రధానంగా ప్రజల వాటా ఈ బియ్యం పంపిణీలో భరించే ఆర్థిక భారం ప్రధానంగా మోసేది ప్రజల వాటా కొద్దిమంది కేంద్ర ప్రభుత్వం వాట ఇంతున్నది రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇంత ఉన్నది నీ వాటైనా నా మాటైనా ఎవరి వాటైనా అది ప్రజల నుండి పన్నుగా రూపేనా సేకరించినటువంటి బడ్జెట్ లోనే కార్యక్రమాన్ని అమలు చేపడతారుగతంలో ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రారంభించారు. తదుపరి కాలంలో ఎన్టీ రామారావు వారసుడిగా వారసత్వంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు రెండు రూపాయలను ఐదు రూపాయలుగా పెంచుకుంటూ వెళ్లారు. 5 రూపాయల 25 పైసలను 2008 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రారంభించారు. ఆరోజు నా అదృష్టం నేను రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో సహచరున్ని. ఈరోజు దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజా వినియోగానికి సంబంధించి ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా మధ్య దళారీ వ్యవస్థను అరికట్టే విధంగా సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆలోచన ఈ రోజు రూపకల్పన చేసింది కాదు ఆరు మాసాల క్రితమే చేసింది. ఈ సన్న బియ్యాన్ని సేకరణ అనేది ప్రభుత్వానికి ఏ విధంగా అనేది ఆలోచించి సన్నరక వరి ధాన్యానికి క్వింటాలు 500 రూపాయలు బోనస్ కల్పించాలని భావించాము ఈ సన్న రకానికి కల్పించడం ఖరీఫ్ లో ఆరంభించాంఅందరూ ఆశ్చర్యపోయారు కేవలం ప్రోత్సాహం సన్న రకానికి పరిమితి అవుతున్నారు అని గత ప్రభుత్వాలు కూడా ఆలోచన చేశాయి కానీ అమలు చేపట్టలేకపోయాయి కానీ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సన్న రకాన్ని ప్రోత్సహింప చేయాలని భావన తలంపుతోని క్వింటాల్కు 500 రూపాయలు ప్రోత్సాహం కల్పించబడే విధంగా కరిఫ్ పంటకు 1200 రూపాయల కోట్లు ప్రోత్సాహం కల్పించారు. ఆ




సేకరించిన ధాన్యం ఈరోజు బియ్యం రూపాన పంపిణీ ఆరంభం చేశారు. ఈ కార్యక్రమం ఆశామాషి కార్యక్రమం కాదు దేశంలోనే ఎవరూ కూడా ఆలోచన చేయలేని కార్యక్రమం ఈ గొప్ప కార్యక్రమంప్రతి పౌరుడికి ఆరు కిలోలు 6 %శ 50 =% 300 రూపాయలు ప్రతి పౌరునికి 300 రూపాయలు ప్రభుత్వం నుండి నేరుగా బెనిఫిట్ అందింప చేస్తుంది ప్రతినెల గతంలో 300 రూపాయలు భారం పడింది అది వినియోగం కాలేదు. తెలంగాణ రాష్ట్రంలో బిలో ప్రావర్టీ లైన్ ఆవరేజ్ గా కోటి కుటుంబాలు ప్రతి మాసం పొందుతారు. 75 శాతం నుండి 80 శాతం వరకు వినియోగదారులు ఉచిత విద్యుత్ పొందుతున్నారు అన్నారు యూనిట్ కి 5 రూపాయలు అయిన 1000 రూపాయలు రాష్ట్రంలో ఉన్నటువంటి ఒక కోటి డొమెస్టిక్ కన్స్యూమర్స్ ఈ నెల 1000 రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు. కుకింగ్ గ్యాస్ 500 రూపాయల కంటే ఎక్కువ భారాన్ని ప్రభుత్వం రియంబర్ చేస్తుంది సిలిండర్ ధర 900 ఉంటే మిగిత 400 రూపాయలు ప్రభుత్వం తోని ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. ఉచిత రవాణా సౌకర్యం మహిళలందరికీ ఉచిత రవాణా సౌకర్యం కనీసం 600 రూపాయలు ప్రతినెల మహిళకు ఉచిత రవాణా ద్వారా ప్రభుత్వం ద్వారా ప్రయోజనం లభిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు రైతాంగానికి రైతు భరోసా కల్పిస్తున్నాం ఎకర సంవత్సరానికి 12,000 రూపాయలు పంటకు 6 వేలు నెలకు 1000 రూపాయలు వస్తున్నాయి. భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబ్ కార్డ్ ఎనర్జిఎస్ ద్వారా 12,000 రూపాయలు నెలకు 1000 రూపాయలు రైతు కు రైతు కూలీలకు ప్రభుత్వం ద్వారా లభిస్తుంది. మహిళా శక్తి ద్వారా ప్రతి మహిళకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది
ప్రతి మహిళ కనీసం లక్ష రూపాయలు రుణం పొందిన ప్రభుత్వం ద్వారా నెలకు 1000 రూపాయలు పొందుతున్నారు
గత ప్రభుత్వం అమలుపరిచినటువంటి పథకాలను కొనసాగిస్తూ నూతనంగా ఇన్ని పథకాలను ఇస్తున్న ఇంకా కొందరు కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుంది అనడం విడ్డూరమని వారిని ఏం అనాలో తెలియడం లేదు అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు ఆరంభింప చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు ప్రజలకు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ బీర్పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్ మాజీ ఎంపీపీ రమేష్ బాబు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రెడ్డి మాది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధు,రఘువీర్ గౌడ్,కార్మిక విభాగం అధ్యక్షుడు బొల్లి శేఖర్ జగదీశ్వర్ నర్సన్న విజయ్,ఫిషర్ సెల్ విభాగం అధ్యక్షులు తోపారపు రజనీకాంత్, బడుగు రాజేందర్,లైశెట్టి విజయ్ గిరిధర్,తోట నరేష్,వివిధ హొదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ విద్యార్థుల అణచివేత దారుణం

### బిఆర్ఎస్ యువజన నేత భక్తు విజయకుమార్

చొప్పదండి ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి):
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను బీఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి



అక్కడున్న చెట్లను కొట్టేసి,జంతువులను చంపి కబ్జా చేసే ప్రయత్నం ఎందుకు చేస్తున్నదని ప్రశ్నించారు. ఇంత వేగంగా భూముల కబ్జాకు ఎందుకు ఆరాటపడుతున్నదో చెప్పాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ఈ ప్రభుత్వం ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ సెంట్రల్ యూనివర్సిటీకి రెండుసార్లు వచ్చి వెళ్లారని, మరీ అలాంటిది విద్యార్థుల పైన ఇన్ని అరాచకాలు జరుగుతున్నా పర్యావరణంపైన,ఇంత అక్రమంగా తమ సొంత ప్రభుత్వం వ్యవహరిస్తున్నా ఎందుకు స్పందించడం లేదని అన్నారు. ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు.

## కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తులు

చొప్పదండి ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి):
కరీంనగర్ కేంద్రీయ విద్యాలయంలో 2 నుండి 9వ తరగతి వరకు ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్ 2 నుండి 11 వరకు కార్యాలయంలో దరఖాస్తులు లభిస్తాయని అన్నారు. ఏప్రిల్ 18 నుండి అడ్మిషన్లు జరుగుతాయని, తల్లిదండ్రులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## మంథని ప్రభుత్వ ఆసుపత్రి లో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### నూతనంగా స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి. సోని ని నియమించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), ఏప్రిల్ – 01:
మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్





మాట్లాడుతూ మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని, స్త్రీ వైద్య నిపుణురాలని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### గ్రామాల్లో సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

చొప్పదండి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో పేదలకు సన్నం బియ్యం అందించే మహత్తర కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపులలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో స్థానిక నాయకులు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు వెదురుగట్టలోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా పేదల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మరొక్కమారు రుజువైందనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ఓల్లాల కృష్ణహరి, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రాజేందర్ రెడ్డి,తొడేటి దేవిడ్, మారం శ్రీనివాస్,చిలుక సంజీవ్, మావురపు రాములు, దూస కైలాషపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## గంగపుత్ర జాతిలో మెరిసిన మట్టిలో మాణిక్యం

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామానికి చెందిన బోరే అర్చన ఎంతో కష్టపడి చదివి ఎలక్ట్రికల్ ( ఏవో ) ఉద్యోగాన్ని సాధించడం జరిగింది. సముద్రాల తిరుపతి మాట్లాడుతూ కృషితో పట్టుదలతో పనిచేస్తే విజయం సొంతం అవుతుందని అర్చన నిరూపించారు,దోనూరు ఒక చిన్న గ్రామం,కనీస పదో తరగతి చదువుకునే సౌకర్యా%శీ% లేని గ్రామం, అటువంటి గ్రామం



నుండి గంగపుత్రుల జాతి ముద్దుబిడ్డ కృషితో పట్టుదలతో చదువుకొని ఉద్యోగం సాధించడం అభినందనైన విషయం. అందుగాను మంగళవారం రోజున గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రల తిరుపతి మరియు తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుమూళ్ళ పవన్ అభినందించి సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోనూరు కుల పెద్దమనుషులు గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ దోనూరు అధ్యక్షులు బోరే రమేష్ ఉపాధ్యక్షులు బోరే సత్తన్న బోరే రమేష్ మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు చిట్యాల లక్ష్మి ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాలు

కోనరావుపేట: ఏప్రిల్:1(ప్రజజ్యోతి): మండలంలోని ధర్మారం గ్రామంలో గౌడ కుల సంఘం అధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు ఒక్క పొద్దులతో అమ్మవారికి



నైవేద్యాలను తయారు చేసి నెత్తిన పెట్టుకుని పురవీధుల గుండా బైండ్ల పూజారుల ఆటపాటలు, యువకుల కేరింతల మధ్య అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటల యందు సల్లాంగా చూడాలని ప్రతి యేటా అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నట్లు గౌడ కులస్థులు పేర్కొన్నారు. ఇక్కడ గౌడ కుల సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 104 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా

### ఏరియా జియం వీసం కృష్ణయ్య

ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు 2024-25 వార్షిక సంవత్సరానికి గాను నిర్దేశించిన 41.30 లక్షల టన్నులకు గాను 42,75,274 టన్నులతో 104 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు.



మంగళవారం స్థానిక జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో 61 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. మార్చి నెలలో 45 రేకుల బొగ్గును రవాణా చేశామని, 3.58 లక్షల టన్నుల బొగ్గులు బట్వాడ చేయడం జరిగిందన్నారు. జెకె 5 ఓసిలో సేఫ్టీగా బొగ్గు వచ్చే వరకు తీయడం జరుగుతుందని తెలిపారు. నూతన జెకె ఓసికి వచ్చే నెలలో ఈసి అనుమతికి అవకాశం ఉందన్నారు. నూతన జెకె ఓసికి 190 మీటర్ల వరకు బొగ్గు తీసే అనుమతి ఉందని, 12 ఏళ్ళు బొగ్గు ఉత్పత్తి సాధ్యమవుతుందని, 20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందన్నారు. రక్షణతో ఏలాంటి ప్రమాదాలు లేకుండా ఉత్పత్తి సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏజియం ఐఈడి గిరిధర్ రావు, సివిల్ డిజియం రవికుమార్, డిజియం (పర్సనల్ ) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం సరి కాదు

### పిడి యస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:

ఏ కారణం లేకుండా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి, తెల్లవారుజామున విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అదుపులోకి



తీసుకోవడం సరి కాదని పిడి యస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. మంగళవారం విద్యార్థి సంఘ నాయకులను అకారణంగా అరెస్ట్ చేసి ఇల్లందు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ గత పాలనలో కార్యక్రమాలకు పిలుపునిస్తే అరెస్టు చేశారని, ప్రస్తుత రేవంత్ రెడ్డి పాలనలో కూడా ఏ కారణం లేకుండానే నిర్బంధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడతానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేస్తున్నాడని, దీనిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు రాష్ట్ర కార్యదర్శి (చంద్రన్న వర్గం) సాంబ, పి డి యస్ యు ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎ. పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ



లక్ష్యమన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సన్న బియ్యం అందించాలనే ప్రభుత్వాలు ఆలోచన ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, మాజీ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, నాయకులు చిల్లా శ్రీనివాస్, కాకటి భార్గవ్, ఉల్లింగ సతీష్, జాఫర్, ఎర్రసంగి వెంకన్న, సైదా మియా, వెంకన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం**

**కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్ రెడ్డి**

తిరుమలాయపాలెం: ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం తిరుమలయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేట, జల్లేపల్లి గ్రామాలలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు, ఆర్ఐ వీరయ్య, మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, మండల నాయకులు పొట్ల కిరణ్, సిరిగద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, అబ్దుల్ కలాం, షేక్ సైపుద్దీన్, చిమ్మా, కోటి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, తురక వేణు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

### మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

### మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్

ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :

6 గ్యారంటీలు, 420 దొంగ హామీలతో రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ లు ఆరోపించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలపై కేసు నమోదు చేయాలని ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే ప్రజాపాలన కాదని, పీడించే పాలన అని విమర్శించారు. ప్రజలకు ఇస్తానన్న హామీలు నెరవేర్చకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 15 నెలల సమయం గడుస్తున్నప్పటికీ హామీలు అమలు చేయడంలో విఫలం కావడమే కాకుండా అసెంబ్లీ సాక్షిగా హామీలు అమలు చేయలేమంటూ చేతులెత్తేసిన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎమర్జెన్సీని తలపించేలా ఇందిరమ్మ పాలన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే కేసులతో పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు.









15 నెలల సమయంలో కేవలం డైవర్ట్ రాజకీయాలకే రేవంత్ ప్రభుత్వం పనిచేసిందే తప్ప, రాష్ట్రంలోని ఏ ఒక్క రంగాన్ని కూడా ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకున్నది లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలకు ఆకర్షితులై ఓటు వేసి నేడు పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు. ఆనాడు ఇంటింటికి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రతి ఒక్క గ్యారెంటీ ని అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు పంచిన ప్రభుత్వానికి నేడు ప్రజలలో గ్యారెంటీ లేకుండా పోయిందని, ఇది పూర్తిగా ప్రభుత్వ విఫలమని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆనాడు ఎన్నికల్లో ఖచ్చితంగా హామీలను నెరవేరుస్తామని ప్రమాణాలు చేసి నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలు చేయలేమని ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, యలమందల వీణ, తోట లలిత శారదా, సిలివేరు అనిత, నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, అజ్మీర భావ్ సింగ్ నాయక్, దాస్యం ప్రమోద్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, సర్దార్ పాషా, నారపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, ఈదుల ముత్తయ్య, సంద ప్రవీణ్, గద్దె శ్రీను, పరికపెల్లి శ్రీను, వార రమేష్, కందుల రఘువీరా రెడ్డి, మలుగుండు ఉపేందర్, సుందరగిరి శీను, నీలం రాజశేఖర్, రమేష్, ఆంజనేయులు, బోడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం'కీలకం

### ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం

### అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### 'సన్న బియ్యం పంపిణీ' పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం/చుంచుపల్లి/సుజాతనగర్, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలి తీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాధ్, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు,



యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.



లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన తల్లాడ ముస్లిం మత పెద్దలు..

### ముస్లింలకు అండగా నిలిచిన గోపిశెట్టి సుస్మిత..

తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):

లితల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. మంగళవారం ఉద్యోగం సాధించిన సుస్మితాను తల్లాడ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్, సదర్ షేక్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్ శాలువాలతో సన్మానించి సత్కరించారు. ముస్లిం సోదరులకు ఆమె అనేక కార్యక్రమాలు చేపట్టారు. తన తండ్రి గోపిశెట్టి వెంకటేశ్వర్లు సహకారంతో ముస్లిం సోదరుల పండుగల నేపథ్యంలో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు వారు ఆర్థిక సాయం అందించి చేదుదువాదోడుగా ఉండేవారు. సుస్మితకు ఉద్యోగం వచ్చిన సందర్భంగా వారందరూ కలిసి ఆమెకు మర్యాదపూర్వకంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజిద్ మౌళి సాబ్, నారాయణపురం సదర్ కమల్, కాజామియా, డాక్టర్ సైదా, కాసిం, ఎండి యాకూబ్, నన్నేసా, బడే మియా, బాజీ నజీర్, షరీఫ్ పాషా, అక్బర్, అహ్మద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## గ్రూపు 1 ఉద్యోగం సాధించిన లక్ష్మి సాహితీని సన్మానించిన వరికొల్లి రమేష్

తల్లాడ, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి న్యూస్ ):

తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన సామాజిక



సేవకులు వరికొల్లు రమేష్ మేనకోడలు వైరాకు చెందిన సంగెపు లక్ష్మి సాహితి గ్రూప్1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను సామాజిక సేవకులు వరి కోల్లు రమేష్ మంగళవారం శాలువాలతో సన్మానించి సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ జోన్ పరిధిలో 49వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 129 ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివిందని, ఆమె గ్రూపు 1 సాధించటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## వివి పాలెం గ్రామంలో ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన రేషన్ కార్డు దారులకు పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ రఘునాధపాలెం మండలం వి వి పాలెం గ్రామంలో మంగళవారం గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ కిషోర్, అధ్యక్షతన ప్రారంభించిన. మార్కెట్ చైర్మన్ హనుమంతరావు,గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని





ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ... సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమమని, సీఎం రేవంత్ రెడ్డి ఇది నిరుపేదల ఆత్మగౌరవం కోసం తెచ్చిన ప్రభుత్వ పథకం అంటూ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమం పెదప్రజలకు లబ్ధి లభిస్తుందని తెలిపారు.

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఫోటోలకు లబ్దిదారులు కలిసి క్షీరాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకటరమణ, దారావత్ వీరు, బానోత్ కృష్ణ,రాము,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, వెంకటసత్యాన్నారాయణ,తగరం ఆదాము, నల్లగట్ల శ్రీనివాస్, తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోపిశెట్టి సుస్మితకు సన్మానం

తల్లాడ, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి న్యూస్ ):

తల్లాడకు చెందిన గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మితకు గ్రూప్ 1 లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను తల్లాడ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరి మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరి మోహన్ రావు, జవ్వాజి నాగేశ్వరరావు, వేమిశెట్టి జగదీష్, మిట్టపల్లి కృష్ణ, బొజ్జ నరసింహారావు, అనుమోలు సర్వేశ్వరరావు, జవ్వాజి నగేష్, నంబూరి కనకయ్య, రామారావు, నంబూరు బాబు, పసుమర్తి మురళి, అనుమోలు సతీష్, వేమి శెట్టి సంతోష్, పసుమర్తి కాశి, మణికంఠ, చైతన్య, తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు అండగా సర్కారు సన్న బియ్యం

ఏఎంసి డైరెక్టర్ వినుకొండ కృష్ణ.

సత్తుపల్లి ఏప్రిల్1 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యాన్ని వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వినుకొండ కృష్ణ సదాశివుని పాలెంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలంలోనే నిరుపేదలకు కావలసిన సంక్షేమ పథకాలు,మాట ఇచ్చిన ప్రకారం అమలు చేస్తున్నారని, గతంలో నిరుపేదలకు సర్కార్ బియ్యాన్ని, సన్న బియ్యం అమలు చేసిన ఘనత కాంగ్రెస్



ప్రభుత్వానికె దక్కిందని, డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నారని, మంత్రులు బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి డోఖా లేకుండా ముందుకు సాగుతుందని తెలియజేశారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇవ్వటం వలన ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. అర్హత కలిగిన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల నాగయ్య,చాట్ల లక్ష్మయ్య, దుబ్బాక చందు,ఆళ్ల సత్యనారాయణ, సగుర్తి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్



మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రతి పేదవాడి కుటుంబానికి అండగా ఉంటాం

మునగాల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేద కుటుంబాలకు సన్న రకం బియ్యం అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రారంభించిన కార్యక్రమాన్ని



మంగళవారం మండల వ్యాప్తంగా మండల అధికారులు మరియు మండల రాజకీయ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మునగాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద వాడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం అందించిన గడత కాంగ్రెస్ దేనిని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒక చక్కటి పథకాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పౌరసరఫరాల శాఖ ,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మునగాల మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కసర్ల కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, కాసర్ల బోస్, కొమ్ము ఈదారావు, మండవ శ్రీనివాస్ (ఆర్.ఎం.పి), మండవ శ్రీనివాస్ (గాలి మిషన్), మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కెలపాటి సాయి యువజన నాయకులు సోంపంగి గోపి, మరియు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉత్పత్తి లక్ష్యం మిస్ అయ్యింది.. !

- బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోని సింగరేణి..
- 72 మిలియన్ టన్నులకు గాను 69 మిలియన్ టన్నులే..
- రాజకీయ ప్రభావంతోనే టార్గెట్ మిస్..?
- గత ఏడాది ఉత్సాహాన్ని... అతి ఉత్సాహంగా మలుచుకుని
- టార్గెట్ చేరువ అవ్వలేక చతికిల పడ్డ బొగ్గు కంపెనీ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31, ప్రజాజ్యోతి :

బొగ్గు తవ్వకాలలో అపార అనుభవం కలిగిన సింగరేణి 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాన్ని మిస్ అయ్యింది.. గడిచిన సంవత్సరం 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న సంస్థ అదే జోరుతో ఈ ఏడాది కూడా అత్యంత ఉత్సాహంతో మరో రెండు మిలియన్ టన్నులను పెంచి 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగింది. అయితే గత ఉత్సాహాన్ని అధికారులు కొందరు అతి ఉత్సాహంగా మలుచుకోవడంతో బొక్కబోర్ల పడ్డట్టు తెలుస్తోంది. చివరి ఏడాది కంటే కూడా ఒక మిలియన్ టన్నుల వెనుకంజలోనే ఉంటూ కేవలం 69 మిలియన్ టన్నులతోనే సర్దుకున్నారు. రవాణా సైతం 65 మిలియన్ టన్నులకే పరిమితమయ్యారు. దీంతో సింగరేణికి పరిపాలన విభాగం పై కోల్ఇండియా



స్థాయిలో విమర్శలు వెలువడుతున్నాయి.

### మాటల గారడిలతో ...

సింగరేణిలో ప్రస్తుతం మాటల గారడిల పరిపాలన కొనసాగుతుంది. ఇదిగో పులి అంటే అదిగో తోక అన్న చందంగా యాజమాన్యం ప్రకటనలు ఉంటున్నాయి. ప్రతి అంశాన్ని పబ్లిసిటీ చేయడమే తప్ప.. ఆచరణలో రావడం లేదు. దీనికి తోడు గనుల అనుమతులు సకాలంలో తీసుకురావడంలో విఫలం అవడంతో పాటు అధికారులు, కార్మికుల మధ్య సమన్వయం చేయలేకపోతున్నారు. ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర, కార్మికుల చైతన్య యాత్ర పేరిట ఉద్యోగులను ప్రభావితం చేసే వినూత్న కార్యక్రమాలను సింగరేణి యాజమాన్యం చేపట్టిన అవి అంతలా ప్రభావం చూపలేకపోయాయి. పైగా వాటికి రాజకీయ రంగులను పులమడంతో తీవ్ర వ్యతిరేకత మొదలైందని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో ఈ ప్రయోగాత్మక కార్యక్రమాలు కూడా ఉత్పత్తి లక్ష్యంపై ప్రభావం చూపినట్లు తెలుస్తుంది. దీనికి తోడు యాజమాన్యంలో ఎక్కువ మేర అధికారుల లోటు, నిర్దేశకుల దిశా నిర్దేశం సన్నగిల్లడంతో సింగరేణి నేడు లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది.

### 3 మిలియన్ టన్నుల వెనుకంజ..

కర్ణుడి చావుకి లక్ష కారణాలు అన్నట్టు సింగరేణి ఈ ఏడు లక్ష్యానికి 3 మిలియన్ టన్నుల వెనుకంజలో ఉండటానికి కూడా అనేక కారణాలు ఉన్నాయి. గత కొంత కాలంగా సంస్థ రాజకీయ ఊబిలో కొట్టుమిట్టాడుతుంది. ఓ ఆర్థిక అవసరాల గనిగా సంస్థను కొందరు రాజకీయ నాయకులు పరిగణిస్తుంటే.. పదవి వ్యామోహానికి కొందరు అధికారులు బానిస అయ్యారని బహిరంగంగా పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో ఎలాంటి అంశంపైన కూడా సరైన నిర్ణయం తీసుకోవడంలో యాజమాన్యం సంకోచిస్తుందని తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఉద్దేశ్యపూర్వకమైన చర్యలతో డైరెక్టర్ స్థాయి అధికారుల పైన కూడా యాజమాన్యం అనైతిక వేటుకు పాల్పడిందని కార్మికుల్లో చర్చ నడుస్తోంది. దీంతో గడిచిన ఆర్థిక సంవత్సరంలో డైరెక్టర్ల స్థానాలన్ని అదనపు బాధ్యతలతోనే కొనసాగాయి. డైరెక్టర్ పా స్థానం ఏకంగా నెలరోజుల పాటు ఖాళీగా ఉంది. ఈ అంశాలన్నీ కార్మికులు, తోటి ఉద్యోగులలో కొంతమేర అసంతృప్తిని నింపాయి. దీంతో ఈ ప్రభావం ఉత్పత్తి లక్ష్యంపై ప్రతికూలంగా మారినట్లు తెలుస్తుంది. దీనికి తోడు యాజమాన్యంలోని అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో కొత్త గనుల అనుమతులు కూడా వెనుకపడినట్లు తెలుస్తుంది. ఇకనైనా నిర్దేశించుకున్న లక్ష్యంలో మూడు మిలియన్ టన్నులు ఎలా వెనుకపడ్డామని యాజమాన్యం సమీక్షించుకుంటుందా.. ? ఇదే వైఖరిని కొనసాగిస్తూ ఈ ఏడాది నిర్దేశించుకున్న 75 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని కూడా మిస్ అవుతుందా వేచి చూద్దాం..

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు- సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు



పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.


## విదేశీ యువతిపై అత్యాచారం

వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు. యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి ఫహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

## వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.


## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు



వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్ధంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన ప్రక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా



ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు. జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967